నిమ్స్ ఆస్పత్రిలో పార్కింగ్ దందా

- అడ్డగోలుగా వసూలు చేస్తున్న నిర్వాహకులు
- పార్కింగ్‌కు స్థలం సరిపోక రోడ్లపై వాహనాలు
- అంబులెన్స్‌ల రాకపోకలకు ఇబ్బంది

సనత్‌నగర్, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రిలో పార్కింగ్ దందా జోరుగా కొనసాగుతోంది. నిమ్స్ ఆస్పత్రికి వచ్చిన రోగుల నుంచి పార్కింగ్ నిర్వాహకులు అడ్డగోలుగా వసూళ్లు చేస్తున్నారు. పార్కింగ్ స్థలాలు మార్చడం, పార్కింగ్ రేట్ల పట్టిక ఏర్పాటు చేయకపోవడంతో పార్కింగ్ కాంట్రాక్టర్, సిబ్బంది ఇష్టం వచ్చినట్లు వసూళ్లు చేస్తున్నారు. పార్కింగ్ స్థలాలను తరచు మార్చడం వల్ల ఆస్పత్రికి రోగిని తీసుకువచ్చిన వారు వాహనం ఎక్కడ పార్క్ చేయాలో తెలియక గందరగోళానికి గురవుతున్నారు. నిమ్స్ ఆస్పత్రికి నగరం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన రోగులు పెద్ద సంఖ్యలో చికిత్స కోసం వస్తారు. రోగులను కలుసుకునేందుకు వారి బంధు మిత్రులు వస్తుంటారు. దాంతో నిమ్స్ ఆస్పత్రి పరిసరాలు వాహనాలతో నిండిపోతున్నాయి. ఇదే అదునుగా పార్కింగ్ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వసూళ్లు చేస్తున్నారు. ఓ వ్యక్తి పార్కింగ్‌లో కారు ఉంచితే 30 నిమిషాలకు రూ.50 వసూలు చేశారు. ఇదేమని అడిగితే పార్కింగ్ రేట్లు పెరిగాయని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. ఆస్పత్రిలో పార్కింగ్ కోసం స్థలం తక్కువగా ఉందని ఈ మాత్రం అవకాశం ఇచ్చినందుకు సంతోషించాలని సూచించారు. ఇది ఒక్కరికి జరిగిన సంఘటన కాదు. నిమ్స్ ఆస్పత్రి ఆవరణ పార్కింగ్‌లో వాహనం నిలిపిన వారికి ఇలాంటి అనుభవమే ఎదరవుతోంది. ఏడాది నుంచి నిమ్స్‌లో పార్కింగ్ సిబ్బంది ఇష్టారాజ్యంగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



నిమ్స్‌లో పార్కింగ్‌లో వాహనాలు, రోడ్లపై నిలిపిన వాహనాలు

ప్రైవేటు వాహనాల పార్కింగ్

నిమ్స్‌లో వాహనాల పార్కింగ్ ప్రాంతంలో కొత్తగా 2000 పడకల భవనం నిర్మించేందుకు పనులు ప్రారంభించారు. దీంతో పార్కింగ్ స్థలం తక్కువయింది. పార్కింగ్ నిర్వాహకులు ప్రైవేటు స్కూల్ బస్సులు, ఇతర వాహనాలను పార్కింగ్‌లో ఉంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. వైద్యులకు, సిబ్బందికి వేర్వేరుగా పార్కింగ్ స్థలాలతోపాటు మరో మూడు ప్రాంతాల్లో వాహనాలకు పార్కింగ్ స్థలం కేటాయించారు. పార్కింగ్ ఏరియాలో స్థలం లేకపోవడంతో నిమ్స్ అంతర్గత రోడ్లపై కార్లు, ఆటోలు నిలిపడంతో అంబులెన్స్‌ల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వాహనదారుల మధ్య ఘర్షణలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. ఆస్పత్రిలో నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతంలో ప్రైవేటు వాహనాలకు చోటిచ్చి, వాహనదారులను ఇక్కట్లు పెడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. నిమ్స్ అధికారులు పార్కింగ్ దందాపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



పుస్తకావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న రచయిత అక్కినేని కుటుంబ రావు

'పట్టణంలో బతుకుదామని' పుస్తకావిష్కరణ

బంజారాహిల్స్, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ ఎందరి జీవితాలకో నిలయం. ప్రతివారిని తనవారిగా సొంతం చేసుకుందని ఇలాంటి అనేక సందర్భాలతో కూడిన 'పట్టణంలో బతుకుదామని' నవల ఆవిష్కరణ శనివారం బంజారాహిల్స్‌లోని ది గ్రీండ్ కేఫ్‌లో జరిగింది. ఈ సందర్భంగా రచయిత అక్కినేని కుటుంబరావు మాట్లాడుతు నవలలోని శీను పాత్ర తన జీవితంగా పేర్కొన్నారు. చదువు ముగించుకుని నాడు హైదరాబాద్‌లో తను పడిన పాట్లు, తన గమనాన్ని చిత్రించానని పేర్కొన్నారు. పుస్తకాన్ని ప్రచురించిన ఎలమి ప్రచురణకర్త పూర్ణిమ తమ్మిరెడ్డి మాట్లాడుతూ నాటి హైదరాబాద్ సౌందర్యం, ఇరానీ ఛాయ్, సైకిల్స్, సినిమాలు, సంగీత, సాహిత్యం అనేక విషయాలను చెబుతు ఒక జీవితాన్ని చిత్రించడం మంచి పరిణామంగా కొనియాడారు. కార్యక్రమంలో డా.ముత్యంరెడ్డి. రచయిత్రి ఓల్గా, రేణుక, శ్రీనివాస్, అరవింద్ ఏవీ. అనువాదకులు అల్లాడి శ్రీధర్, లిఖిత్, మురళిసర్కార్, తెలుగు కలెక్టివ్ మాధవ్, సాయి. ప్రమీళ తదితరులు పాల్గొన్నారు.

భీష్మాచారి మృతికి గవర్నర్ దత్తాత్రేయ సంతాపం

ఖైరతాబాద్, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): ఆర్ఎస్ఎస్ ప్రచారక్ భీష్మాచారి మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం ప్రకటించారు. ఆయన యువకుడిగా ఉన్నప్పటి నుంచి దేశ సేవకే అంకితమై మన దేశంలో పలు రాష్ట్రాలతో పాటు వివిధ దేశాల్లో సామాజిక సేవలు అందించడంతో పాటు భారతీయ సంస్కృతి, ఔన్నత్యాన్ని పెంపొందించారని పేర్కొన్నారు. తనకు 1965 నుంచి భీష్మాచారి పరిచయమని, ఎప్పుడూ చిరునవ్వుతో పలకరించేవారని అన్నారు. భీష్మాచారి మృతదేహం నగరానికి శుక్రవారం అర్ధరాత్రి అనంతరం చేరుకోగా అఖిల భారత స్థాయి ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, ఆయన అభిమానులు, స్థానికులు దర్శించుకున్నారు. అనంతరం పంజాగుట్ట శ్మశాన వాటికలో జరిగిన అంత్యక్రియల్లో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పోడియంపై రెండో స్థానంలో అఖిల్

హైదరాబాద్ రేసర్ అఖిల్‌కు రెండో స్థానం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో భాగంగా జరుగుతున్న ఫార్ములా-4 చాంపియన్‌షిప్ తొలి రేసులో హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ జట్టు రేసర్ అఖిల్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. శనివారం మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో జరిగిన ఈ రేసులో అఖిల్ 27 నిమిషాల 2.059 సెకన్లలో రేసును ముగించాడు. బెంగళూరు స్పీడ్‌స్టర్స్ రేసర్ జెడెన్ అగ్రస్థానంలో నిలవగా, అదే జట్టుకు చెందిన అభయ్ తృతీయ స్థానంతో సరిపెట్టుకున్నాడు.



కూన వెంకటేష్‌గౌడ్ పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్

ముగిసిన కూన వెంకటేష్‌గౌడ్ అంత్యక్రియలు

బేగంపేట, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): కొంతకాలంగా నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న టీటీడీపీ రాష్ట్ర నాయకులు కూన వెంకటేష్‌గౌడ్ శుక్రవారం రాత్రి కన్నుమూశారు. శనివారం ఆయన పార్థివ దేహాన్ని బేగంపేటలోని బ్రాహ్మణవాడి నుంచి వారి స్వగ్రామం గాజులరామారానికి తీసుకువెళ్లారు. ఆయన పార్థివ దేహాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్‌యాదవ్, కేపీ వివేకనంద్‌గౌడ్, కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యేలు మర్రి శశిధర్‌రెడ్డి, కూన శ్రీశైలంగౌడ్, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమతో పాటు నాయకులు విశాల్ సుధాం, బీఆర్ఎస్ నేత టి.శ్రీహరి, నరేందర్‌రావుతో పాటు వందలాది మంది అభిమానులు సందర్శించి నివాళులర్పించారు. గాజులరామారంలోని శ్మశాన వాటికలో ఆయన అంత్యక్రియలను పెద్ద కుమారుడు కూన శ్రవణ్‌కుమార్‌గౌడ్ నిర్వహించారు.

పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన యువకులు

బోరబండ, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): కొందరు యువకులు మద్యం మత్తు లో పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన సంఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఇందిరానగర్ ఫేజ్-1కు చెందిన రవిపై మొగలయ్య అన్న కొడుకు మల్లేష్ బంధువులు చందు, శ్రీను శుక్రవారం ఘర్షన పడ్డారు. రవి శనివారం బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏమి జరిగిందో తెలుసుకోవడానికి వచ్చిన పోలీసులపై మల్లేష్, చందు, శ్రీను మద్యం మత్తులో ఉండి పోలీసులపై దురుసుగా ప్రవర్తించడంతో ఇరువురిని అరెస్టు చేసి విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు.

వినాయక మండపంలో హుండీ చోరీ

బంజారాహిల్స్, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): వినాయక మండపంలో హుండీ చోరీకి గురైంది. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 3 ఆరోరాకాలనీలో సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఈ నెల 13న ప్రశాంత్, అతని బంధువు శివశంకర్ కొద్ది సేపు పడుకున్నారు. అనంతరం భోజనం చేసి మండపానికి వచ్చే సరికి హుండీ కనిపించలేదు. వెంటనే ప్రశాంత్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. హుండీలో సుమారు ఆరు వేల రూపాయలు ఉంటాయని పోలీసులకు చెప్పాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బంగారు, వెండి ఆభరణాలు..

బంజారాహిల్స్, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): ఓ ఇంట్లో బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయి. జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 54లో ఉంటున్న అఖిలారెడ్డి జూలై 18న బెంగళూరుకు వెళ్లి ఆగస్టు 14న తిరిగి నగరానికి వచ్చారు. ఇటీవల పూజ గదిలో చూడగా రెండు కిలోల వెండి ప్లేట్ కనిపించలేదు. బెడ్ రూంలోని కబోర్డులో వెతకగా రెండు వజ్రపు బంగారు ఉంగరాలు, రెండు రుద్రాక్ష మాలలు, ఓ ఉంగరం కనిపించలేదు. ఆమె ఇంట్లో పనిచేస్తున్న పుల్లారావు, సురేష్ మీద అనుమానాలు వ్యక్తం చేస్తూ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని మృతి

మాదాపూర్, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ఢీకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అక్కడికక్కడే మృతి చెందింది. బర్కత్‌పురాకు చెందిన మాధవి(25) మాదాపూర్‌లో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తుంది. శనివారం మాధవి విధులు ముగించుకొని ఇంటికి వెళ్లేందుకు కొత్తగూడ చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుంది. గచ్చిబౌలి నుంచి వేగంగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఆమెను ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో మాధవి అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మాధవి (ఫైల్)



రాజీవ్ నగర్ గణేశ్ మండపం వద్ద సామూహిక సరస్వతీ పూజ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఘనంగా సామూహిక సరస్వతీ పూజ

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): రాజీవ్‌నగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండపం వద్ద శనివారం సామూహిక సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్ మాట్లాడుతూ గణేశ్ మండపం ఎదురుగా 400 మంది విద్యార్థులతో సామూహిక సరస్వతీ పూజ ఘనంగా జరిగిందన్నారు. విద్యార్థులు చదువులో ఉన్నత స్థాయికి చేరాలంటే సరస్వతీ కటాక్షం తప్పనిసరిగా ఉండాలన్నారు. అందుకే కాలనీ విద్యార్థులతో సరస్వతీ పూజ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీ వాసులు చంద్రశేఖర్ రెడ్డి, కిలారి సత్యనారాయణ, హేమ, లక్ష్మీ చౌదరి, మోహన్ రావు, రజిని, జగన్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటగిరి గణపతి మండపం వద్ద అన్నదానం చేస్తున్న సంపత్‌కుమార్ గౌడ్



వెంకటగిరి డెవలప్‌మెంట్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ జూబ్లీహిల్స్ ఇన్‌చార్జి లంకెల దీపక్‌రెడ్డి



మధురానగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేసిన పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్ తదితరులు



రహ్మత్‌నగర్‌లో గణపతి మండపం వద్ద అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి



మీడియా మిత్రుల ప్రసాద పంపిణీలో హైకోర్టు న్యాయమూర్తి వేణుగోపాల్ దంపతులు

గణనాథుడికి ఘనంగా పూజలు

బంజారాహిల్స్, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లోని ఓ కార్పొరేట్ కార్యాలయంలో వినాయక నిమజ్జనాన్ని ఉద్యోగులు వైభవంగా నిర్వహించారు. ఉద్యోగులంతా సంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేస్తూ గణనాథుడిని హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో లడ్డూను మురళీధర్‌రెడ్డి, కౌశిక్ ఆనంద్, శ్రీనివాస్‌గౌడ్‌లు రూ.2.52 లక్షలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో సీఈవో అనూప్‌కుమార్ సక్సేనా, భారతి సిమెంట్స్ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీడియా మిత్రుల ప్రసాదం పంపిణీ

ఖైరతాబాద్, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ భారీ గణపతి వద్ద మీడియా మిత్రులు వరుసగా 20వ సంవత్సరం భక్తులకు ప్రసాద పంపిణీ చేశారు. ఉదయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ప్రసాద పంపిణీలో శనివారం తీపి బూంది, పులిహోర, శనగలు, రవకేసరి ప్రసాదాల పంపిణీతో పాటు దాదాపు 2 వేల మందికి అన్నదానం చేశారు. ఇందులో హైకోర్టు న్యాయమూర్తి ఈవీ వేణుగోపాల్ దంపతులు హాజరై భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. మల్లన్న సమర్థ్, అద్విక్ తదితరులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ గణపతిని దర్శించుకున్న జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, తదితరులు



కార్పొరేట్ ఆఫీసులో లడ్డూను కొనుగోలు చేసిన అనంతరం నిమజ్జనంలో పాల్గొన్న ఉద్యోగులు



వెంకటేశ్వరనగర్‌కాలనీలో వినాయకుడిని దర్శించుకున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి



ఫిలింనగర్‌లో వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్



జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 71లో శ్రీ సిద్ది వినాయక యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మండపంలో పూజలు చేస్తున్న యూత్ సభ్యులు

మతం మారినా రిజర్వేషన్లు మార్చొద్దు

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

బంజారాహిల్స్, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): దళిత కులాలలో జన్మించి మతం మారిన కారణంగా రిజర్వేషన్లు మార్చడం ఎంతమాత్రం సమంజసం కాదని వక్తలు అభిప్రాయపడ్డారు. సోమాజిగూడలోని పర్యాటక భవన్‌లో సివిల్ రైట్స్ ఇనిషియేటివ్ ఇంటర్నేషనల్లీ (సీఆర్ఐఐ) ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీఆర్ఐఐ అధ్యక్షుడు బాబురావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి రిటైర్డ్ ఐపీఎస్ అధికారులు మధు, రాణి కుముదుని, తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, నేషనల్ క్రిస్టియన్ బోర్డు అధ్యక్షుడు జాన్ మాస్క్, ప్రొ. గాలి వినోద్ తదితరులు హాజరై మాట్లాడారు. దేశంలో ఏ కులానికి లేనివిధంగా కేవలం దళితులు మతం మారిన వెంటనే వారి రిజర్వేషన్లను తొలగించడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 1950వ దశలో రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా ఈ విధానాన్ని తీసుకొచ్చినప్పటి నుంచి ఈ వివక్ష కొనసాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ బాలకిషన్ కమిషన్ వివిధ రాష్ట్రాల్లో పర్యటించి త్వరలో తెలంగాణకు రానున్న నేపథ్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని దళిత క్రైస్తవులంతా కమిషన్ ముందు తమ వాదనను బలంగా వినిపించనున్నట్లు చెప్పారు. కేవలం సామాజిక వెనుకబాటు ఆధారంగానే రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు.

సమావేశంలో బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు ఆల్కా మనోజ్, ప్రొ.రాజేశ్వర్, శంకర్ లూక్, వరంగల్ మాజీ కార్పొరేటర్ బోడ దిన్న, యునైటెడ్ ఇండియన్ క్రిస్టియన్ జేఏసీ నాయకుడు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు. సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది ఫ్రాంక్లిన్ సీజర్ వర్చువల్‌గా మాట్లాడారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

ఎంత ఉన్నతికి ఎదిగినా సంస్కారం ముఖ్యం

చిక్కడపల్లి, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): ఉన్నతస్థాయికి ఎదగడమే ముఖ్యం కాదని ఎంత సంస్కారవంతంగా వారు ఉన్నారన్న దానిపై వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి అన్నారు. వంశీ ఆర్ట్ థియేటర్స్ వార్షిక వేడుకలలో భాగంగా ప్రముఖ నటుడు తనికెళ్ల భరణికి అక్కినేని భానుమతి పేరిట వంశీ పురస్కారం ప్రదాన సభ శనివారం రాత్రి త్యాగరాయగానసభలో జరిగింది. ముఖ్యఅతిథిగా జస్టిస్ రాధారాణి హాజరై పురస్కారం బహూకరించారు. ఈ సందర్భంగా వంశీ కథలు సంపుటి ఆవిష్కరించారు. దర్శకుడు రేలంగి నరసింహారావు వికలాంగ సంస్థ జాతీయ నాయకుడు కె.నాగేశ్వరరావు, సాహితీకిరణం ఎడిటర్ పొత్తూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

54 ప్రపంచరికార్డ్‌ల సోనాలి ఆచార్జీకి ఘన సన్మానం

- మండల ఆర్ట్‌తో తొమ్మిది అడుగుల వేంకటేశ్వర స్వామి చిత్రపటం

పంజాగుట్ట, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన శాస్త్రీయ నృత్యకారిణి, గాయకురాలు, చిత్రకారిణి సోనాలి ఆచార్జీ అరుదైన రికార్డులను సొంతం చేసుకున్నారు. మండల ఆర్ట్‌తో తొమ్మిది అడుగుల వేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని వేసి ఒకేసారి 54 ప్రపంచ రికార్డులను సాధించారు. ఈ సందర్భంగా శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ సుబ్రమణ్యం, జాతీయ, అంతర్జాతీయ వరల్డ్ రికార్డ్స్ ఆర్గనైజేషన్స్ సమన్వయకర్త డాక్టర్ కేవీ రమణారావు, నటుడు పసునూరి శ్రీనివాసులు, బీజేపీ మెడికల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ సుందరయ్య, తదితరులు ఘనంగా సన్మానించారు. శాస్త్రీయ నృత్యకారిణిగా, గాయకురాలిగా, చిత్రకారిణిగా రాణిస్తున్న సోనాలి ఆచార్జీ 66 రోజుల వ్యవధిలో 54 గంటలు కష్టపడి 9.3 అడుగుల ఎత్తు,7.3 అడుగుల వెడల్పుతో మండల ఆర్ట్ విధానంలో తొమ్మిది అడుగుల వేంకటేశ్వర స్వామి చిత్రాన్ని వేయడం అభినంద నీయమని వేణుగోపాలాచారి అన్నారు. తనకు ఒకేసారి 54 ప్రపంచ రికార్డులు రావడం సంతోషంగా ఉందని సోనాలి ఆచార్జీ అన్నారు. కార్యక్రమంలో దైవజ్ఞ శర్మ పాల్గొన్నారు.



సోనాలి ఆచార్జీని సన్మానిస్తున్న వేణుగోపాలాచారి, సుబ్రమణ్యం, కెవి.రమణారావు, తదితరులు

వీసీ గారూ.. ఒక్కసారి వచ్చిపోరూ..!

- నెల రోజులుగా జేఎన్‌టీయూకు రాని ఇన్‌చార్జి వీసీ
- వీసీ ఆమోదంలేక నిలిచిన బీటెక్ సెమిస్టర్ల ఫలితాలు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూకు రెగ్యులర్ వైస్ చాన్స్‌లర్‌ను ప్రభుత్వం ఎప్పుడు నియమిస్తుందోనని వర్సిటీ అధికారులు, అటానమస్ కాలేజీల విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. వర్సిటీలో పాలన మందగిస్తుండటమే వీరి ఎదురుచూపునకు కారణం. గత మే 22 నుంచి ఇన్‌చార్జి వీసీగా ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం కొనసాగుతున్నారు. గతంలో రెగ్యులర్ వైస్ చాన్స్‌లర్ ఉన్నప్పుడు ఫైళ్లు నిర్దేశిత సమయంలో క్లియర్ అయ్యేవి. అయితే ప్రస్తుతం ఇన్‌చార్జి వీసీ యూనివర్సిటీకి నెలకు ఒక్కసారైనా రాకపోతుండటంతో బీటెక్ 2, 4, 6 సెమిస్టర్ల ఫలితాల ఫైళ్లు పెండింగ్‌లో పడ్డాయి. ఇన్‌చార్జి వీసీగా ఉన్న ఐఏఎస్ అధికారికి ఉన్న అదనపు బాధ్యతలతో బిజీగా ఉండటంతో ఫైళ్ల క్లియరెన్స్‌లో జాప్యం జరుగుతోందని విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. యూనివర్సిటీలోని వివిధ విభాగాలకు సంబంధించిన ఫైళ్లతోపాటు అటానమస్ కళాశాలల్లో బీటెక్ చదువుతున్న వేలాది మంది విద్యార్థుల ఫలితాలకు సంబంధించిన ఫైళ్లు పెండింగ్‌లో పడ్డాయి. జూన్‌లో పరీక్షలు జరిగి జూలైలో మూల్యాంకనం పూర్తయినా ఫలితాలను జేఎన్‌టీయూ ప్రకటించకపోవడంపై అటానమస్ కాలేజీల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. జేఎన్‌టీయూ పరిధిలో మొత్తం 175 ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా.. వీటిలో 95 అఫిలియేటెడ్ కాలేజీలు, 80 వరకు అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలున్నాయి. అఫిలియేటెడ్ కళాశాల విద్యార్థులకు పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, ఫలితాల ప్రకటన వంటి వాటిని వర్సిటీ పరీక్షల విభాగమే చూసుకుంటోంది. అటానమస్ కళాశాలలకు ఆయా కళాశాలల సిబ్బందే పరీక్షలు, మూల్యాంకనం పూర్తి చేస్తారు. ఫలితాలను మాత్రం యూనివర్సిటీ ఉన్నతాధికారుల ఆమోదం తర్వాతే ప్రకటిస్తుంటారు.

బాధ్యతలు వేరొకరికి అప్పగిస్తే మేలు..

ఇన్‌చార్జ్ వీసీ.. వర్సిటీ పాలనకు తగినంత సమయం కేటాయించలేకపోతున్నారని, అలాంటప్పుడు వర్సిటీలోని సీనియర్ అధికారికి ఆ బాధ్యతలు అప్పగిస్తే బాగుండేదని విద్యార్థి సంఘాల ప్రతినిధులు అంటున్నారు. సకాలంలో ఫలితాలు రాక ఇంజనీరింగ్ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, రెగ్యులర్ ఫైళ్లు సైతం క్లియర్ కాక వివిధ విభాగాల్లో పనులు నిలిచిపోతున్నాయని చెబుతున్నారు. ప్రభుత్వం వీలైనంత త్వరగా జేఎన్‌టీయూకు రెగ్యులర్ వీసీని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు.

● ఘన స్వాగతం



తొలిసారిగా శనివారం నగరానికి విచ్చేసిన తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్‌కు ఘన స్వాగతం పలుకుతున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసన సభ్యుడు ఎన్.శ్రీగణేశ్. (సికింద్రాబాద్-ఆంధ్రజ్యోతి)

అశోక్ మృతి బాధాకరం: ఎమ్మెల్యే తలసాని

రాంగోపాల్‌పేట్, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): మాజీ కార్పొరేటర్ నర్సింగరావు కుమారుడు, కాంగ్రెస్ నాయకుడు అశోక్ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం రాంగోపాల్ పేట్‌లోని అశోక్ నివాసానికి వెళ్లి భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ, అశోక్ మృతి చాలా బాధాకరమని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అతెల్లి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, వెంకటేషన్ రాజు, నాయకులు శ్రీహరి, కొశికె కిషోర్, లక్ష్మీపతి నివాళులర్పించారు.



కూన వెంకటేష్‌గౌడ్ పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్

ముగిసిన కూన వెంకటేష్‌గౌడ్ అంత్యక్రియలు

బేగంపేట, సెప్టెంబర్ 14(ఆంధ్రజ్యోతి): కొంతకాలంగా నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న టీటీడీపీ రాష్ట్ర నాయకులు కూన వెంకటేష్‌గౌడ్ శుక్రవారం రాత్రి కన్నుమూశారు. శనివారం పార్థివ దేహాన్ని బేగంపేటలోని బ్రాహ్మణవాడి నుంచి వారి స్వగ్రామం గాజులరామారానికి తీసుకువెళ్లారు. ఆయన పార్థివ దేహాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్‌యాదవ్, కేపీ వివేకానందగౌడ్, కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యేలు మర్రి శశిధర్‌రెడ్డి, కూన శ్రీశైలంగౌడ్, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ, నాయకులు విశాల్ సుధాం, బీఆర్ఎస్ నేత టి.శ్రీహరి, నరేందర్‌రావుతో పాటు వందలాది మంది అభిమానులు సందర్శించి నివాళులర్పించారు. గాజులరామారంలోని శ్మశాన వాటికలో ఆయన అంత్యక్రియలను పెద్ద కుమారుడు కూన శ్రవణ్‌కుమార్‌గౌడ్ నిర్వహించారు.

రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన అమ్ముగూడ రైల్వే స్టేషన్ పరిధిలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. అమ్ముగూడ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నంబర్ 1 సమీపంలోని రైల్వే ట్రాక్ క్యావెలరీ బ్యారెక్స్ వైపు నుంచి సనత్‌నగర్ వైపు వెళ్తున్న దారిలో ఆటుగా వస్తున్న గూడ్స్ రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఒలిఫెంటా బ్రిడ్జి వద్ద వ్యక్తి మృతి

అడ్డగుట్ట, సెప్టెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్‌లో ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ ఒలిఫెంటా బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని 40 ఏళ్ల వ్యక్తి చనిపోయి ఉండగా సమాచారం అందు కు న్న గోపాలపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

కిడ్నాప్, దోపిడీ, అత్యాచారం, హత్య కేసులో ఇద్దరికి జీవితఖైదు

దుండిగల్, సెప్టెంబర్ 14(ఆంధ్రజ్యోతి): మహిళా అడ్డాకూలీని కిడ్నాప్ చేసి, అత్యాచారం చేసి ఆమె వద్ద ఉన్న బంగారు నగలు దోచుకుని దారుణంగా హత్య చేసిన ఇద్దరు వ్యక్తులకు రంగారెడ్డి ఎల్‌బీనగర్ కోర్టు జడ్జి డాక్టర్ కె.పట్టాభిరామారావు జీవిత ఖైదు విధించారని మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రూ.300ల జరిమానా చెల్లించాలని తీర్పు చెప్పారన్నారు. వివరాల్లోకి వెళితే... 2021 జూలై 25న మల్లంపేట అడ్డా నుంచి నాగర్‌కర్నూల్‌జిల్లా యాప్రాల మండలం చంద్రబండ తండాకు చెందిన మహిళ(35) కిడ్నాప్‌నకు గురైంది. దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీకెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించారు. ఐడీఏ బొల్లారానికి చెందిన కుర్వ కుమారస్వామి(30), మాసనమోళ్ల నర్సమ్మ(30) సదరు మహిళకు మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేశారు. ఆమెను జిన్నారం ప్రాంతలోని నిర్మానుష ప్రాంతానికి తీసుకెళ్లి మద్యం తాగించారు. ఆమెను కుర్వ స్వామి బలవంతంగా అత్యాచారం చేశాడు. అనంతరం నర్సమ్మ సాయంతో ఆమెను హత్య చేశాడు. దుండిగల్ పోలీసులు ఆధారాలు చూపడంతో ఈనెల 13న కోర్టు నిందితులకు యావజ్జీవ కారాగారా శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.



నిందితులు కుర్వ స్వామి, నర్సమ్మ

అవినీతి ఫిర్యాదులపై డిస్కం దృష్టి

● మేడ్చల్, సరూర్‌నగర్, హబ్సిగూడ సర్కిళ్లలో కొందరిపై ఫిర్యాదులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖ గ్రేటర్‌పరిధిలోని పలు సర్కిళ్లలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న అవినీతిపై వస్తున్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టిసారించింది. మేడ్చల్, సరూర్‌నగర్, హబ్సిగూడ సర్కిళ్ల పరిధిలో కొంతమంది ఆర్టిజన్లతో పాటు లైన్‌మన్లు, ఏఈలు, ఏడీఈ, డీఈలపై అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. పలు సెక్షన్లలో కొంతమంది అధికారులు తమకు నచ్చిన వ్యక్తులకే కాంట్రాక్టు పనులు అప్పగిస్తున్నారనే ఫిర్యాదులు అందుతున్నాయి. పలు డివిజన్లలో కొంతమంది డీఈ, ఏడీఈ స్థాయి అధికారులు డబ్బులిస్తేనే పనులు చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో అవినీతి ఫిర్యాదులు, గతేడాది కాలంగా ఆయా డివిజన్లు, సెక్షన్లలో చేపట్టిన పనులపై విచారణలు చేపట్టేదిశగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అవినీతి సెల్‌కు పెద్దసంఖ్యలో ఫిర్యాదులు రావడంపై కొంతమంది అధికారులు, సిబ్బంది తమపై ఎప్పుడూ చర్యలు తీసుకుంటారనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అవినీతి ఆరోపణలపై వచ్చే ఫిర్యాదులను నిష్పక్షపాతంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరుతున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని మృతి

మాదాపూర్, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ఢీకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అక్కడికక్కడే మృతి చెందింది. బర్కత్‌పురాకు చెందిన మాధవి(25) మాదాపూర్‌లో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తుంది. శనివారం మాధవి విధులు ము గించుకొని ఇంటికి వెళ్లేందుకు కొత్తగూడ చౌరస్తా వద్ద రోడ్డు దాటుతోంది. అదే సమయంలో గచ్చిబౌలి నుంచి వేగంగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఆమెను ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో మాధవి అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పార్వతీ పుత్రా పాహిమాం..

వాడవాడలా గణనాథుడికి ఘనంగా పూజలు



బోయిన్‌పల్లి చెక్‌పోస్టులో లారీ అసోసియేషన్ సభ్యుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు



తిరుమలగిరి శాస్త్రినగర్‌లో కాంగ్రెస్ నాయకురాలు నాగేని సరిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో ఎమ్మెల్యే శ్రీగణేశ్ ప్రత్యేక పూజలు చేశారు. సుబ్రహ్మణ్య స్వామి ఆలయ మాజీ చైర్మన్ సంతోష్ యాదవ్, భిక్షపతి రెడ్డి పాల్గొన్నారు.



సీతాఫల్‌మండి మధురానగర్‌లోని బీజేపీ ఆఫీస్‌లో మేకల కీర్తి హర్షకిరణ్ నెలకొల్పిన మండపంలో పూజలు చేసిన బీజేపీ మహాకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, మాజీ కార్పొరేటర్ మేకల సుజాత, ఆర్. కృష్ణమూర్తి, హరి, కన్నాభిరామ్ తదితరులు



బోయినపల్లి చెక్‌పోస్టు వద్ద విఘ్నేశ్వర లారీ అసోసియేషన్ నెలకొల్పిన గణనాథుడిని దర్శించుకున్న కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, మాజీ సభ్యుడు కె.పాండుయాదవ్, పాతబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్, బీజేపీ ఓబీసీ విభాగం నాయకుడు బాణుక మల్లికార్జున్ తదితరులు

సికింద్రాబాద్,సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ల పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. బస్తీలు, కాలనీల్లోని అపార్ట్‌మెంట్లు, చౌరస్తాలు, ఆలయ ఆవరణల్లో నెలకొల్పిన మండపాల్లో పార్వతీ తనయుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వినాయక నామస్మరణతో మండపాల పరిసరాలు మార్మోగుతున్నాయి. నవరాత్రుల్లో 8వ రోజైన శనివారం స్థానికులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు మండపాలను సందర్శించి గణనాథుడికి పూజలు నిర్వహించారు. మండపాల వద్ద నిర్వహించిన అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. తీన్మార్ డప్పులు, యువకుల నృత్యాల నడుమ కొన్ని మండపాల గణేశులను నిమజ్జనానికి తరలించారు.

సికింద్రాబాద్,సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ల బృందం



కళాసీగూడలో బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వంజరపు ఆంజనేయులు ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొశికె కిరణ్మయి తదితరులు



రాణిగంజ్ మేకల బండలో శ్రీచక్ర వినాయక కిరణ్ స్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గణనాథుడి వద్ద పూజలు చేసిన నిర్వాహకులు రాజ్ కిరణ్, సునీల్, సుశీల్, విశ్వం, మహేష్ తదితరులు



బొల్లారం కాటన్ బజార్‌లోని హనుమాన్ ఆలయంలోని గణేశుని వద్ద నిర్వహించిన అన్నదానంలో పాల్గొన్న ఆలయ ఈఓ మహేందర్ రెడ్డి, బాబు సుందరం, ప్రేమ్ కుమార్ తదితరులు



రాంగోపాల్‌పేట్ డివిజన్ ఆవులమందలో సునీల్ యాదవ్ ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో పూజలు చేసిన మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి. పాల్గొన్న దయానందరావు, నర్సింగరావు, రమేష్, విజయ్, నరేందర్ తదితరులు



చిలకలగూడలో మేకల చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్న బీజేపీ సికింద్రాబాద్ మహాకాళి జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్



బౌద్ధనగర్‌లో వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నేత రాంచందర్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు



తార్నాకలోని హనుమాన్‌నగర్‌లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొట్లం భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అసోసియేషన్ సభ్యులు కృష్ణ గౌడ్, రఘు, అర్జున్, చిన్ని కృష్ణ, శ్రీను, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ జరిపించాలి

● నిజనిర్ధారణ కమిటీ సభ్యులను విడుదల చేయాలి
● పౌర హక్కుల సంఘం నేతలు

బర్కత్‌పుర, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రఘునాథ్‌పాలెం కరికగూడెం ఆడవులలో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ జరిపించాలని పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ గుంటి రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.సురేష్, నగర అధ్యక్షుడు పి.ఎం.రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌లు మాట్లాడారు. ఎన్‌కౌంటర్‌పై వాస్తవాలను తెలుసుకుని ప్రజలకు తెలియజేయడానికి సంఘటన స్థలానికి వెళ్తున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్, కార్యదర్శి నారాయణరావు, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి బాలన్న, హైదరాబాద్ సభ్యులు సుదర్శన్, వెంకటేష్, బాలకృష్ణ తదితరులను ఖమ్మం జిల్లా పోలీసులు మణుగురు బస్టాండ్ వద్ద అరెస్ట్ చేసి అశ్వరావుపేట పీఎస్‌కు తరలించారని వారన్నారు. బూటకపు ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారని ఈ వాస్తవాలను నిజనిర్ధారణ కమిటీ బయట పెడుతుందనే పోలీసులు అక్రమ అరెస్టులకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. అరెస్ట్ చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ గుంటి రవి



పోడియంపై రెండో స్థానంలో అఖిల్

హైదరాబాద్ రేసర్ అఖిల్‌కు రెండో స్థానం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో భాగంగా జరుగుతున్న ఫార్ములా-4 చాంపియన్‌షిప్ తొలి రేసులో హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ జట్టు రేసర్ అఖిల్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. శనివారం మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో జరిగిన ఈ రేసులో అఖిల్ 27 నిమిషాల 2.059 సెకన్లలో రేసును ముగించాడు. బెంగళూరు స్పీడ్‌స్టర్స్ రేసర్ జెడెన్ అగ్రస్థానంలో నిలవగా, అదే జట్టుకు చెందిన అభయ్ తృతీయ స్థానంతో సరిపెట్టుకున్నాడు.

వినాయక మండపంలో హుండీ చోరీ

బంజారాహిల్స్, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): వినాయక మండపంలోని హుండీ చోరీకి గురైంది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3 అరోరా కాలనీలో సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఈ నెల 13న ప్రశాంత్, అతని బంధువు శివశంకర్ కొద్ది సేపు పడుకున్నారు. అనంతరం భోజనం చేసి మండపానికి వచ్చే సరికి హుండీ కనిపించలేదు. వెంటనే ప్రశాంత్ బంజారాహిల్స్ పోలీసుల కు ఫిర్యాదు చేశాడు. హుండీలో సుమారు ఆరు వేల రూపాయలు ఉంటాయని పోలీసులకు చెప్పాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బంగారు,వెండి ఆభరణాలు అపహరణ

బంజారాహిల్స్, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి): దొంగలు ఓ ఇంట్లోని బంగారు, వెండి ఆభరణాలను అపహరించుకెళ్లారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం... జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 54లో ఉంటున్న అఖిలారెడ్డి జూలై 18న బెంగళూరుకు వెళ్లి ఆగస్టు 14న తిరిగి నగరానికి వచ్చారు. ఇటీవల పూజ గదిలో చూడగా రెండు కిలోల వెండి ప్లేట్ కనిపించలేదు. బెడ్ రూంలోని కబోర్డులో వెతకగా రెండు వజ్రపు బంగారు ఉంగరాలు, రెండు రుద్రాక్ష మాలలతోపాటు ఒక ఉంగరం కనిపించలేదు. ఆమె తన ఇంట్లో పనిచేస్తున్న పుల్లారావు, సురేష్ మీద అనుమానం వ్యక్తం చేస్తూ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

54 ప్రపంచ రికార్డ్‌ల సోనాలి ఆచార్జీకి ఘన సన్మానం

పంజాగుట్ట, సెప్టెంబర్ 14(ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన శాస్త్రీయ నృత్యకారిణి, గాయకురాలు, చిత్రకారిణి సోనాలి ఆచార్జీ అరుదైన రికార్డులను సొంతం చేసుకున్నారు. మండల ఆర్ట్‌తో తొమ్మిది అడుగుల వేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని వేసి ఒకేసారి 54 ప్రపంచ రికార్డులను సాధించారు. ఈ సందర్భంగా శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం, జాతీయ, అంతర్జాతీయ వరల్డ్ రికార్డ్స్ ఆర్గనైజేషన్స్ సమన్వయకర్త డాక్టర్ కేవీ రమణారావు, నటుడు పసునూరి శ్రీనివాసులు, బీజేపీ మెడికల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ సుందరయ్య తదితరులు ఆమెను ఘనంగా సన్మానించారు. శాస్త్రీయ నృత్యకారిణిగా, గాయకురాలిగా, చిత్రకారిణిగా రాణిస్తున్న సోనాలి ఆచార్జీ 66 రోజుల వ్యవధిలో 54 గంటలు కష్టపడి 9.3 అడుగుల ఎత్తు,7.3 అడుగుల వెడల్పుతో మండల ఆర్ట్ విధానంలో తొమ్మిది అడుగుల వేంకటేశ్వర స్వామి చిత్రాన్ని వేయడం అభినందనీయమని వేణుగోపాలాచారి అన్నారు. తనకు ఒకేసారి 54 ప్రపంచ రికార్డులు రావడం సంతోషంగా ఉందని సోనాలి ఆచార్జీ అన్నారు. కార్యక్రమంలో దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.



మండల ఆర్ట్‌తో వేసిన వేంకటేశ్వర స్వామి చిత్రపటం



ప్రపంచ రికార్డ్‌లను సాధించిన సోనాలి ఆచార్జీని సన్మానిస్తున్న వేణుగోపాలాచారి, సుబ్రహ్మణ్యం, కేవీ రమణారావు తదితరులు



సినీనటుడు రాజాకు జ్ఞాపికను అందిస్తున్న జయకర్ డేనియల్

రక్తదానానికి యువత ముందుకు రావాలి

రెజిమెంటల్‌బజార్,సెప్టెంబర్ 14(ఆంధ్రజ్యోతి): యువత రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని సినీనటుడు రాజా అన్నారు. శనివారం గ్రేటర్ హైదరాబాద్ వైఎంసీఏ 180 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా వైఎంసీఏ, లయన్స్ క్లబ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ వైఎంసీఏలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హా జరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రక్తం ప్రాణంతో సమానమని, అత్యవసర సమయంలో రక్తం ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. వైఎం సీఏ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ జయకర్ డేనియల్ మాట్లాడుతూ, సేక రించిన రక్తాన్ని తలసేమియా, హెచ్‌ఐవీ రోగులకు అందిస్తామన్నారు. కార్య క్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, సైబరాబాద్ డీసీపీ కరుణాకర్, టీఎస్ ఐఐసీ ఛైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కస్టమ్స్ అధికారి ప్రసన్న కుమార్,లయన్స్ క్లబ్ ప్రతినిధులు లేనార్డ్, కెన్నెత్, జవహర్ కెనెడీ, జాన్సన్ డేవిడ్, నవీన్ పాల్గొన్నారు.

నేడు పార్థివ మహాలింగార్చన సమాప్తి ఉత్సవాలు



పార్థివ మహాలింగాలకు పూజలు చేసి హారతిస్తున్న రామనాథ శర్మ

మారేడుపల్లి, సెప్టెంబర్ 14 (ఆంధ్రజ్యోతి) : మారేడుపల్లి నెహ్రూ నగర్ కాలనీలో కాశీవాసుల నిర్మల రామనాథ శర్మ ఆధ్వర్యంలో గత నెల 9న ప్రారంభమైన పార్థివ మహాలింగార్చన 50వ వార్షికోత్సవ శివ పూజా కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 15వ తేదీన పార్థివ మహాలింగార్చన సమాప్తి ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. 38 రోజుల పాటు ప్రతి రోజూ 365 లింగాలను పుట్టమట్టితో తయారు చేసి వ్రతం పీటపై వాటిని ప్రతిష్టించి పూజలు చేశారు. ఇలా పూజలు చేసిన మొత్తం 14 వేల లింగాలను ఈ నెల 18వ తేదీన ధర్మపురి క్షేత్రం గోదావరి నదిలో నిమజ్జనం చేయనున్నట్లు రామనాథ శర్మ తెలిపారు. ప్రతిరోజూ వందలాది మంది భక్తులు పార్థివ మహాలింగార్చన వార్షికోత్సవంలో పాల్గొని లింగాలను దర్శించుకున్నారని ఆయన అన్నారు.